SK1 one NEWS HD
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 143 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 12-08-2026

## 'రేవంత్ సోదరులకు కోట్ల రూపాయలు ఎలా వస్తున్నాయి?

### రేవంత్ సోదరులకు షెల్ కంపెనీలు.. భారీగా లబ్ధి

- సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారని కేటీఆర్ ఆరోపణ
- టెసరాక్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయించారని విమర్శ
- కేవలం లక్ష రూపాయల మూలధనంతో కంపెనీ ఏర్పాటు చేశారని వెల్లడి



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి సోదరులకు కోట్ల రూపాయలు ఎలా వస్తున్నాయంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మంగళవారం మిగతా 2లో.

## లీడర్లకు లేని టియర్ గ్యాస్ కేవలం స్టూడెంట్స్‌పైనే ఎందుకు?



జార్ఖండ్‌లో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ఉపయోగించడాన్ని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రంగా ఖండించారు.

రాజకీయ పార్టీలు ఆందోళనలు చేసినప్పుడు టియర్ గ్యాస్, లాఠీచార్జ్ ఎందుకు చేయడం లేదని, కేవలం విద్యార్థులపై మాత్రమే ఇలాంటి చర్యలు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.

జార్ఖండ్‌లో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ఉపయోగించడాన్ని మిగతా 2లో

## ఈ స్కామ్‌కు బాధ్యత వహిస్తూ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి

### కొడుకును కాపాడుకోవడం కోసం చరిత్ర హీనులవుతారా?

- డీఎస్సీ అక్రమాలపై విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ప్రజల ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పడం లేదు?
- సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆగ్రహం
- డీఎస్సీ పేపర్ లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి



'డీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి. ఈ స్కామ్‌కు బాధ్యత వహిస్తూ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి. మిగతా 2లో

## 'సీబీఐ విచారణ జరపాలి.. లోకేశ్ రాజీనామా చేయాలి"




- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని మాజీ మంత్రి ఆర్కే రోజా డిమాండ్ చేశారు.
- మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని చెప్పారు.
- నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

నగరి: డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని మాజీ మంత్రి ఆర్కే రోజా డిమాండ్ చేశారు. మిగతా 2లో

- సామాన్యుడిపై ధరల భారం వద్దు.. ఎల్ నినోను అధిగమించి 15 శాతం వృద్ధి సాధించాలి: సీఎం చంద్రబాబు
- ఏపీ ఆర్థిక వృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 2025-26 రెండో త్రైమాసికంలో 10.7శాతం వృద్ధిరేటు నమోదు
- ఎల్ నినో ప్రభావం, ధరల పెరుగుదలపై సీఎం ఆందోళన
- 15 శాతం వృద్ధిరేటు సాధించాలని అధికారులకు కొత్త లక్ష్యం
- సామాన్యుడిపై ధరల భారం పడకుండా కమిటీ ఏర్పాటుకు సూచన
- ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటూ సానుకూల వృద్ధిరేటుతో దూసుకెళ్తోంది.
- గడిచిన రెండేళ్లుగా జాతీయ సగటును మించి ప్రగతి సాధిస్తున్న ఏపీ, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. అయితే, ఈ సానుకూల వాతావరణంలోనూ ఎల్ నినో రూపంలో పొంచివున్న ముప్పును ముందుగానే పసిగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దానిని అధిగమించి రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు పథంలో నడిపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## జాతీయ సగటును మించిన ఏపీ వృద్ధి రేటు

### ఆర్థిక సమీక్షలో సీఎం కీలక ఆదేశాలు!




ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటూ సానుకూల వృద్ధిరేటుతో దూసుకెళ్తోంది. గడిచిన రెండేళ్లుగా జాతీయ సగటును మించి ప్రగతి సాధిస్తున్న ఏపీ, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. అయితే, ఈ సానుకూల వాతావరణంలోనూ ఎల్ నినో రూపంలో పొంచివున్న ముప్పును ముందుగానే పసిగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దానిని అధిగమించి మిగతా 2లో

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడింది




- జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు.
- వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు. జేజీవీ, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు.

జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు. మిగతా 2లో

## చంద్రుడిపై శాశ్వత స్థావరం.. భారత్‌ను భాగస్వామిగా ఆహ్వానించిన నాసా

- మూన్ బేస్ కార్యక్రమంలో చేరాలని నాసా ఆహ్వానం
- చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద స్థావరం ఏర్పాటుకు ప్రణాళిక
- చంద్రయాన్-3 విజయంతో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు




చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయాలన్న అమెరికా ప్రణాళికలో భారత్ భాగస్వామి అయ్యే అవకాశం ఉంది. నాసా ప్రతిపాదించిన 'మూన్ బేస్' కార్యక్రమంలో చేరాలని ఇస్రోను అమెరికా ఆహ్వానించింది. బెంగళూరులో ఆగస్టు 5, 6 తేదీల్లో జరిగిన భారత్-అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఈ ఆహ్వానం అందింది. మిగతా 2లో

## ఆంక్షలు విధించడం అమెరికాకు వ్యసనంగా మారింది

- అమెరికా ఆర్థికమంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ ఇరాన్
- లక్ష్యాలను సాధించడంలో విఫలమైనప్పుడల్లా ఆంక్షల అస్త్రాలను ప్రయోగిస్తోందని మండిపాటు
- ఆంక్షల బెదిరింపులతో తమను లొంగదీసుకోలేరని వ్యాఖ్య



ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలపై, ముఖ్యంగా తమ దేశంపై ఆర్థిక ఆంక్షలు విధించడం అమెరికాకు ఒక అలవాటుగా, చివరకు వ్యసనంగా మారిపోయిందని మిగతా 2లో

## ఆగస్టు 15 తర్వాత ఉద్యమ కార్యాచరణ తీవ్రం



- పార్టీనేతల మధ్య సయోధ్య.. సర్జరీ పూర్తయింది, లంచ్‌లు, డిన్నర్‌లు కూడా జరిగాయి
- సినిమా పిచ్చి ఉన్నవారు కొంతమంది జనసేనలోకి పోతున్నారు
- మీడియా చిట్‌చాట్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

ఆగస్టు 15 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, తప్పులు, హామీల అమల్లో వెనుకడుగు, ఫీజు బకాయిలు తదితరాలపై ఉద్యమ కార్యాచరణ తీవ్రం చేయనున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో

- పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్..
- హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.
- మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.
- ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు.
- 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.
- మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు.
- పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం MCRHRDలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు

## పేద పిల్లల కలలకు చిరునామాగా.. యంగ్ ఇండియా స్కూల్స్

### మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం MCRHRDలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని మిగతా 2లో

## తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహనకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.
- ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు.
- హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహనకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆగస్టు 12 నుంచి మిగతా 2లో

## చంద్రుడిపై శాశ్వత స్థావరం..

## భారత్‌ను భాగస్వామిగా ఆహ్వానించిన నాసా

చంద్రుడి దక్షిణ ధ్రువం సమీపంలో మానవులు నివసించే తొలి శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయాలన్నది నాసా ప్రణాళిక. వ్యోమగాములు అక్కడ నివసించడంతో పాటు పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మానవ సహిత, మానవ రహిత మిషన్ల ద్వారా అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా ఏర్పాటు చేయనున్నారు.చంద్రుడి దక్షిణ ధ్రువానికే నాసా ప్రాధాన్యం ఇస్తోంది. అక్కడ శాశ్వతంగా నీడలో ఉండే కొన్ని ప్రాంతాల్లో మంచు రూపంలో నీరు ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ నీటిని తాగడానికి, ఆక్సిజన్, రాకెట్ ఇంధనంగా మార్చుకునే అవకాశం ఉంది. భవిష్యత్తులో అంగారకుడిపై మానవ యాత్రలకు చంద్రుడిని కీలక కేంద్రంగా ఉపయోగించుకోవాలన్నది నాసా లక్ష్యం.చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 ఆగస్టులో చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అక్కడ దిగాయి. ల్యాండింగ్ ప్రాంతానికి 'శివశక్తి పాయింట్'గా పేరు పెట్టారు. నాసా ఇప్పుడు అదే ప్రాంతంలో స్థావరం ఏర్పాటుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇస్రో అనుభవం కీలకంగా మారనుంది.మూన్ బేస్ సహకారం ఆర్టెమిస్ అకార్డ్స్ కింద భారత్-అమెరికా భాగస్వామ్యానికి కొనసాగింపుగా ఉండనుంది. శాంతియుత, పారదర్శక, సుస్థిర అంతరిక్ష అన్వేషణకు ఈ ఒప్పందం మార్గదర్శకంగా ఉంటుంది. 2023 జూన్ 21న భారత్ ఆర్టెమిస్ అకార్డ్స్‌పై సంతకం చేసింది.బెంగళూరు సమావేశంలో అంతరిక్ష పరిశోధనల నుంచి లభించే శాస్త్రీయ సమాచారాన్ని పరస్పరం పంచుకోవడంపైనా చర్చలు ముందుకు తీసుకెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.భారత్, అమెరికా ఇప్పటికే నిసార్ ఉపగ్రహం ద్వారా భారీ అంతరిక్ష సహకారాన్ని కొనసాగిస్తున్నాయి. భవిష్యత్‌లో శాస్త్రీయ పరిశోధనలు, మానవ అంతరిక్ష ప్రయాణ సాంకేతికతపై కలిసి పనిచేయాలని తాజా సమావేశంలో నిర్ణయించారు.భారత్ గగన్‌యాన్ కార్యక్రమంతో మానవ అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతోంది. అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, భవిష్యత్తులో చంద్రుడిపై మానవ కార్యకలాపాల వంటి లక్ష్యాలను 'స్పేస్ విజన్ 2047'లో భారత్ నిర్దేశించుకుంది. ఈ నేపథ్యంలో నాసా ఆహ్వానం ఇస్రోకు కీలక అవకాశంగా మారనుంది.

## ఆంక్షలు విధించడం అమెరికాకు వ్యసనంగా మారింది

ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆంక్షల ద్వారా ఇరాన్‌ను 'ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాం' అంటూ అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ చేసిన వ్యాఖ్యలపై ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఘాటుగా స్పందించారు. దౌత్య మార్గాల్లో అనుకున్న లక్ష్యాలను సాధించడంలో విఫలమైనప్పుడల్లా అమెరికా ఈ ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగిస్తోందని, అవి పనిచేయనప్పుడు మరింత తీవ్రతను పెంచుతూ తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.దశాబ్దాలుగా ఇరాన్ ప్రజలు అమెరికా విధించిన కఠినమైన ఆంక్షలను తట్టుకుని నిలబడ్డారని, కేవలం ఆంక్షల బెదిరింపులతో తమ దేశాన్ని లొంగదీసుకోవడం ఎవరికీ సాధ్యం కాదని బఘాయి స్పష్టం చేశారు. అమెరికా నాయకులు ఈ విపరీత ధోరణిని, చెడు అలవాటును ఇలాగే కొనసాగిస్తే, భవిష్యత్తులో దౌత్యపరమైన సంక్షోభాల నుంచి గౌరవప్రదంగా బయటపడే అవకాశాలను వారే స్వయంగా నాశనం చేసుకుంటారని హెచ్చరించారు.మరోవైపు, ఇరాన్ ప్రభుత్వం ఆంక్షలను అధిగమించడానికి డిజిటల్ ఆస్తులు, రహస్య బ్యాంకింగ్ నెట్‌వర్క్‌లపై ఆధారపడుతోందని అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ ఆరోపించారు. ఇరాన్ కొనసాగిస్తున్న అక్రమ ఆర్థిక వ్యవస్థలను గుర్తించి త్వరలోనే పూర్తిగా ధ్వంసం చేస్తామని వెల్లడించారు.ఇంకోవైపు, అమెరికాతో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ ఇరాన్ సైనిక నాయకత్వంలో కీలక నియామకాలు జరిగాయి. దేశ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ తొలిసారిగా మిలిటరీ విభాగంలో ప్రధాన మార్పులు చేశారు. సాయుధ దళాల చీఫ్‌గా మేజర్ జనరల్ అలీ అబ్దొల్లాహీని, డిప్యూటీ చీఫ్‌గా కియుమర్స్ హైదరీని నియమించారు. అలాగే శక్తివంతమైన ఇస్లామిక్ రివాల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్‌గా మేజర్ జనరల్ అహ్మద్ వాహిదీని, ఆయన డిప్యూటీగా మొస్తఫా ఇజాదీని బాధ్యతల్లోకి తీసుకువచ్చారు. మొజ్తబా ఖమేనీ నాయకత్వంలో జరిగిన ఈ అత్యున్నత స్థాయి నియామకాలు ప్రాంతీయ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## ఆగస్టు 15 తర్వాత ఉద్యమ కార్యాచరణ తీవ్రం

ఎన్.రాంచందర్‌రావు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలు, విధానాలపై త్వరలోనే పాదయాత్ర, బస్సుయాత్ర ఇతర రూపాల్లో చేపట్టబోయే పోరుబాటపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈనెల 15 తర్వాత 'క్యూర్'పై నిపుణులు, వివిధ వర్గాల ప్రజల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరిపేందుకు వర్క్‌షాప్ నిర్వహిస్తామని చెప్పారు. క్యూర్‌లో పన్నుల విధానం, కార్పొరేటర్ల పాత్ర, పట్టణ ప్రణాళిక, నీరు--మురుగునీటి వ్యవస్థలను వేరు చేయడం వల్ల ఎదురయ్యే సమస్యలు, పన్నుల భారం వంటి ముఖ్యమైన విషయాలపై స్పష్టత కొరవడిందన్నారు.బీజేపీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో రాంచందర్‌రావు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన 'హిట్లూర్, హిల్ట్, హైడ్రా'(త్రీహెచ్)తో రాష్ట్రంలో అభివృద్ధి స్తంభించిపోయిందన్నారు. హైడ్రా సెలక్టివ్‌గా అక్రమ కట్టడాలను ధ్వంసం చేస్తోందని, ఎంఐఎంకు సంబంధించిన వాటి విషయంలో చర్యలేవీ తీసుకోవడం లేదని ఆరోపించారు. 'రేవంత్ వరుణయాగం చేస్తే.. మేము వారు కొట్టుకుపోవాలని వాయుయాగం చేస్తాం'అని నవ్వుతూ ఓ ప్రశ్నకు బదులిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ లోపాలు, పాలనా వైఫల్యాలతోనే అధికారులు కోర్టుల వద్ద పదే పదే మొట్టికాయలు తినాల్సి వస్తోందన్నారు. పరిపాలనా వ్యవస్థ దెబ్బతిన్నప్పుడే న్యాయవ్యవస్థ అడుగుపెడుతుందనే నానుడిని నిజం చేస్తూ ప్రస్తుత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. ఈ నెల 14న హైదరాబాద్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి వివేకానంద విగ్రహం వరకు తిరంగా యాత్ర నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ నేతల సయోధ్య పూర్తయిందా అన్న ఓ విలేకరి ప్రశ్నకు 'అది అయ్యింది.సర్జరీ తర్వాత పోస్ట్ ఆపరేషన్ కేర్ పూర్తయి లంచ్‌లు, డిన్నర్లు కూడా అయ్యాయి'అని నవ్వుతూ రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. బీజేపీ నుంచి కొందరు జనసేనలో చేరుతున్నారు కదా అని ఓ విలేకరి ప్రశ్నించగా 'సినిమా పిచ్చి ఉన్నవారు కొంతమంది జనసేనలో పోతున్నారు. వెళ్లిన వారిని అడిగితే నేను పవన్ ఫ్యాన్ అని అంటున్నారు. గతంలో ఎందుకు వెళ్లలేదు అని అడిగితే అప్పుడు జనసేన తెలంగాణలో లేదు కాబట్టి వెళ్లలేదు అని అన్నారు. వెళ్లే వారిని అడ్డుకోలేం కదా'అని రాంచందర్‌రావు బదులిచ్చారు.

## తెలంగాణను హెచ్‌ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రేపు ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ నుంచి నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగనుందని మంత్రి తెలిపారు. సుమారు 1500 మంది ర్యాలీలో పాల్గొననున్నట్లు తెలిపారు.హెచ్‌ఐవీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హెచ్‌ఐవీ ఇతరులకు, ముఖ్యంగా పుట్టబోయే శిశువులకు సంక్రమించకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలన ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'బి పాజిటివ్ టు స్టాప్ హెచ్‌ఐవీ పాజిటివ్' నినాదంతో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణను హెచ్‌ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. కాగా.. రేపు ఈ ర్యాలీలో మంత్రులు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించనున్నారు. కాలేజీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు ర్యాలీలో పాల్గొననున్నారు.

## "సీబీఐ విచారణ జరపాలి.. లోకేశ్ రాజీనామా చేయాలి"

మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని చెప్పారు. నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.మెగా డీఎస్సీలో అక్రమాలకు బాధ్యతవహిస్తూ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలంటూ నగిరి నియోజక వర్గంలో ఆర్కే రోజా ఆధ్వర్యంలో నిరసన రాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పుత్తూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రోజా మాట్లాడారు."ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మొదటి ఉద్యోగ నోటిఫికేషన్ ఇది. ఆ తర్వాత జరిగిన అవకతవకతల గురించి చూశాం. క్వశ్చన్ పేపర్ తయారు చేసే నవీన్ అనే వ్యక్తికి ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. సో అక్కడే మీకు పేపర్ లీకేజ్ అయింది అనేది అందరికీ అర్థమయింది. పేపర్ లీకేజ్ కాకపోతే ఫస్ట్ ర్యాంక్ వచ్చిన నవీన్ కి ఎందుకు ఉద్యోగం ఇవ్వలేదు? రెండో ర్యాంక్ నుంచి ఎందుకు ఇచ్చారు అనేది వాళ్లు చెప్పాలి. రెండోది స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇవ్వడం. ఎప్పుడు కూడా స్పోర్ట్స్ కోటాలో ఎగ్జామ్ పెట్టి, ఆ ఎగ్జామ్ ద్వారా సర్టిఫికేట్లు వెరిఫై చేసే ఉద్యోగాలు ఇస్తారు. కానీ వీళ్లు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాక దొంగ జీవోలు తీసుకొచ్చారు. పోస్ట్‌లను అమ్ముకునేందుకు దాని ద్వారా డబ్బులు దోచుకోవడానికి ఈ జీవోలని వాడారు" అని వ్యాఖ్యానించారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడింది

జీజీవీ, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ అయినట్లు తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అని చెప్పుకొచ్చారు.జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట్ చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్‌కు రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందుకు రావాలన్నారు. వైసీపీ దిక్కుతోచని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. డీఎస్సీ పూర్తి పారదర్శకంగా జరిగిందని.. ఏం చేయాలో తెలియక వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని మండిపడ్డారు.క్రీడా కోటాలో ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షుడు అన్నారు. వైసీపీ చేస్తున్న నిరసనలను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని తెలిపారు.

## పేద పిల్లల కలలకు చిరునామాగా.. యంగ్ ఇండియా స్కూల్స్

దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నాయని సీఎం వెల్లడించారు.

సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్..

'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు హైదరాబాద్ మెట్రోరైల్ రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ పై సీఎం ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాతబస్తీ మెట్రో పనులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ పొడవునా రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ కారిడార్‌లో మెట్రో పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని తెలిపారు. మెట్రో విస్తరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

అదనపు బోగీలపై..

హైదరాబాద్ మెట్రోకు రోజురోజుకు రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణీకుల రద్దీకి తగినట్టుగా మెట్రో రైల్?కు అదనపు బోగీలను జత చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి మెట్రో రైల్ కోచెస్?ను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మెట్రో ఫేజ్-2 లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ కారిడార్ కోసం ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి అవసరమైన సలహాలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.డిసెంబర్?లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. సమ్మిట్ నిర్వహణకు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార రంగంలో వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్?లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది నిర్వహించిన సమ్మిట్‌లో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పురోగతికి సంబంధించి పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, ప్రభుత్వ సలహాదారులు రామకృష్ణారావు, ఎన్వీఎస్ రెడ్డి, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సగటును మించిన ఏపీ వృద్ధి రేటు

రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు పథంలో నడిపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రణాళికా విభాగం అధికారులు సమర్పించిన జూలై నెల ఆర్థిక నివేదికపై ఆయన సమీక్ష నిర్వహించారు.

అన్ని రంగాల్లోనూ అద్భుత ప్రగతి

ప్రణాళికా విభాగం నివేదిక ప్రకారం, రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధి రేటు 2023-24లో 6.5 శాతం ఉండగా, 2025-26 నాటికి 9.9 శాతానికి పెరిగింది. ముఖ్యంగా వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో గణనీయమైన వృద్ధి నమోదైంది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రామిక రంగం 10.6 శాతం, సేవా రంగం 9.9 శాతం చొప్పున వృద్ధి సాధించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలుగా నిలిచాయి. పశుసంవర్ధక శాఖలో మాంసం, గుడ్ల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఐటీ, రవాణా, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకున్నాయి. టెక్నాలజీ వినియోగంతో జీఎస్టీ వసూళ్లు 21 శాతం పెరిగి రూ.13,282 కోట్లకు చేరగా, రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం కూడా ఆశాజనకంగా ఉంది. రూ.2.88 లక్షల కోట్ల విలువైన మెగా ప్రాజెక్టులు, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ పెట్టుబడులు గ్రౌండింగ్‌లో మంచి వృద్ధిని కనబరిచాయి.

ఎల్ నినో సవాల్.. సీఎం దిశానిర్దేశం

ఈ ఆర్థిక ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, ఎల్ నినో ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో లోటు వర్షపాతం ఉంది. కృష్ణా నదిలో ప్రవాహాలు లేక శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు నిండలేదు. గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించి ఆదుకున్నాం. భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నాయి. ఈ పరిస్థితుల్లో జీఎస్‌డీపీ పడిపోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి" అని ఆయన సూచించారు.ప్రజలపై ఎలాంటి ధరల భారం పడకుండా చూసేందుకు తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. "సామాన్యుడిపై భారం పడకూడదు. నీటి లభ్యత, ఉత్పత్తులకు విలువ జోడింపు వంటి అంశాలపై తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలి. వాణిజ్య పన్నుల శాఖ మాదిరిగా అన్ని శాఖల్లో టెక్నాలజీని వాడి లక్ష్యాలు సాధించాలి" అని స్పష్టం చేశారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా నివేదికలు సిద్ధం చేస్తే లక్ష్య సాధన సులభమవుతుందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపై ప్రభావం పడకుండా చూడాలని, మొత్తంగా రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు దిశగా నడిపించేందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ప్రణాళికా విభాగం ఈడీ వీఆర్ అలపర్తి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పురోగతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆసక్తికర గణాంకాలు వెల్లడయ్యాయి. రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు గత రెండేళ్లుగా జాతీయ సగటు కంటే మెరుగైన స్థానంలో కొనసాగుతున్నట్లు సీఎమ్‌కు సమర్పించిన నెలవారీ ఆర్థిక నివేదికలు స్పష్టం చేశాయి.ఆర్థిక సంవత్సరం 2023-24లో 6.5 శాతంగా ఉన్న జీఎస్‌డీపీ వృద్ధి రేటు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి నాటికి గణనీయంగా పుంజుకొని 9.9 శాతానికి చేరుకుందని అధికారులు వివరించారు. రాష్ట్రంలో వివిధ రంగాల పురోగతి మరియు కచ్చితమైన ప్రణాళికల అమలు వల్లనే ఈ స్థాయిలో ఆర్థిక వ్యవస్థ వేగం పుంజుకుందని సమీక్షలో తేలింది.పన్ను వసూళ్లలో కూడా రాష్ట్రం రికార్డు స్థాయి వృద్ధిని నమోదు చేసింది. నివేదిక ప్రకారం జీఎస్టీ (+రూ) ఆదాయం ఏకంగా 21 శాతం వృద్ధితో రూ. 13,282 కోట్లకు చేరుకుంది. వ్యాపార అనుకూల వాతావరణం, సమర్థవంతమైన పన్నుల నిఘా మరియు డిజిటల్ విధానాల అమలు ఈ పెరిగిన ఆదాయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. రాష్ట్రంలో ఉత్పత్తి, సేవలు మరియు వినియోగ రంగాల విస్తరణ జీఎస్టీ ఆదాయంలో స్పష్టంగా కనిపిస్తోందని అధికారులు వివరించారు.అయితే, భవిష్యత్తులో రాబోయే ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల స్థూల ఉత్పత్తులు పడిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ, పరిశ్రమల రంగాలపై ఒత్తిడి పడకుండా వివిధ ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యూహాలను అమలు చేస్తూ జాతీయ వృద్ధి రేటును మించి రాష్ట్ర ఆర్థిక ప్రగతిని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎమ్ చంద్రబాబు స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు.

## 'రేవంత్ సోదరులకు కోట్ల రూపాయలు ఎలా వస్తున్నాయి?

ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడి గా వ్యవహరిస్తోంది. సీఎం సోదరులు ఏ హోదాతో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు" అంటూ దుయ్యబట్టారు. "సీఎం సోదరుల వ్యవహారశైలిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం. రాష్ట్రంలో సీఎం రేవంత్ సోదరులకు ప్రత్యేక రూల్స్ ఎందుకు?. సీఎం రేవంత్‌రెడ్డి దోపిడీని ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. చదువు రాని రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లుతో కంపెనీలు పెట్టారు. ఆ కంపెనీలో ఒక్క ఎంప్లాయ్ లేరు.. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు కేటాయింపు. 200 కోట్ల విలువ చేసే స్థలాన్ని 7 వేల కోట్లకి కేటాయించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆ కంపెనీకి కొండల్ రెడ్డికి సంబంధం లేదని ఎలా చెబుతారు?మీ శాఖలో ఏం జరుగుతుందో శ్రీధర్ బాబుకి తెలియదా? లేక సీఎం ఒత్తిడికి తలొగ్గరా? కొండల్ రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్ళారు. ఈ భూ కేటాయింపులను వదలం. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయట పెడతాం. 74 లక్షల ఓట్లు తొలగించబోతున్నారనేది ఆందోళనకరం. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాంఅర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తాం. తెలంగాణకి అన్యాయం చేసే జీఆర్‌ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా? లేదా స్పష్టం చేయాలి. జలసౌధాలో జరిగే జీఆర్‌ఎంబీ ఎజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తాం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదు" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు నామమాత్రపు అర్హతలతో భారీ కంపెనీలను రిజిస్టర్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి సోదరులు బడా కంపెనీలకు యజమానులుగా మారుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేని కంపెనీలను చిన్న నివాసాల చిరునామాలతో రిజిస్టర్ చేయించారని పేర్కొన్నారు. అటువంటి ఒక కంపెనీకే దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ముఖ్యంగా, అనుముల కొండల్ రెడ్డి తన లింక్డ్‌ఇన్ ప్రొఫైల్‌లో 'టెసరాక్' కంపెనీకి ఛైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. మరో సోదరుడు జగదీశ్ రెడ్డి కాంట్రాక్టులు దక్కించుకుంటుండగా, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు.ప్రతిపాదిత ఫోర్త్ సిటీ పరిధిలోని భూముల కేటాయింపులపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఒకరోజు ముందే ఇవే తరహా ఆరోపణలు చేసిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొండల్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న టెసరాక్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మహేశ్వరం మండలం రావిర్యాలలో సుమారు ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకు కేటాయించారని, దాని అసలు మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని క్రిశాంక్ పేర్కొన్నారు. ఆ కంపెనీకి కేవలం రూ.లక్ష మూలధనం ఉందని, పటాన్‌చెరులోని ఒక చిన్న నివాసం నుంచి కార్యకలాపాలు సాగిస్తోందని ఆరోపించారు. కాగా, క్రిశాంక్ చేసిన ఆరోపణలను మంత్రి డి.శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.

## కొడుకును కాపాడుకోవడం కోసం చరిత్ర హీనులవుతారా?

ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.9 వేల కోట్ల బకాయి.. వసతి దీవెన బకాయి వెంటనే చెల్లించాలి. ఇంటింటికీ బాండ్లు ఇచ్చి, మేనిఫెస్టోలో చెప్పినట్టుగా నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి బకాయిలతో కలిపి చెల్లించాలి. ఇంత స్పష్టంగా విద్యార్థులు, యువత, ప్రజలు చంద్రబాబును డిమాండ్ చేస్తుంటే, వాటిని డైవర్ట్ చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేయడం ఎంత వరకు సమంజసం?' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం చంద్రబాబును నిలదీశారు. ప్రజలు అడుగుతున్న డిమాండ్‌లను అంగీకరిస్తారా? లేక కొడుకును కాపాడుకోవడం కోసం చరిత్ర హీనులుగా మిగిలిపోతారా? అని ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీల్లో లక్షలాదిగా విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, ప్రజలు పాల్గొన్నారని పేర్కొన్నారు. తప్పు చేసిన ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తూ, స్ఫూర్తిదాయకంగా నిలిచారని అభినందించారు. విద్యార్థులు, యువకుల కోసం, వారి భవిష్యత్తు కోసం గత రెండు నెలలుగా అన్ని వర్గాల మద్దతుతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు చేసిన పోరాటాలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు.

10 కార్యక్రమాలకు విశేష మద్దతు

'చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ఉల్లంఘనకు పూనుకున్నారు. పోలీసు బలంతో అణచి వేయాలని చూశారు. నిర్బంధాలు, బెదిరింపులు, నోటీసులను ఖాతరు చేయకుండా, నియంతృత్వానికి ఎదురొడ్డి.. ప్రజలతో కలిసి, లక్షలాది సంఖ్యలో బయటకు వచ్చి గట్టిగా పోరాటం చేశారు. నిర్బంధాలన్నింటినీ ఎదుర్కొంటూ, ప్రతి అడ్డంకినీ అధిగమిస్తూ శాంతియుతంగా ఈ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. గడిచిన 74 రోజుల్లో రాష్ట్ర గవర్నర్‌ను కలవడం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నిర్వహించిన 10 కార్యక్రమాలు.. అశేష ప్రజానీకం మద్దతుతో అత్యంత విజయవంతం అయ్యాయి' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెల నుంచి ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

మే 29 -- రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి విభాగం నిరసనలు

జూన్ 1 -- జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసనలు, వినతి పత్రాలు

జూన్ 8, 9 -- నియోజకవర్గ స్థాయి టౌన్ హాల్ సమావేశాలు

జూన్ 12 -- 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరసన ర్యాలీలు

జూన్ 18 -- రాష్ట్ర గవర్నర్‌ను కలిసి డీఎస్సీపై విచారణ కోరుతూ వినతిపత్రం

జులై 28 -- రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజనుల నిరసన ర్యాలీలు

జులై 31 -- జిల్లా కలెక్టర్లు జేసీలకు వినతులు

ఆగస్టు 3, 4 -- రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ టేబుల్, టౌన్‌హాల్ సమావేశాలు

ఆగస్టు 6, 8 -- నియోజకవర్గాల స్థాయిలో రిలే నిరాహార దీక్షలు

ఆగస్టు 10 -- రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు

ఇంత మంది అడుగుతున్నా నోరు విప్పరా?

ఇన్ని కార్యక్రమాల ద్వారా లక్షల మంది ప్రశ్నించినా చంద్రబాబు నోరు మెదపడం లేదని, లోకేశ్ సమాధానం చెప్పడం లేదని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'డీఎస్సీ పేపర్ లీకేజీ, అక్రమాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ (విద్యా దీవెన), వసతి దీవెన కింద దాదాపుగా రూ.9 వేల కోట్ల బకాయిల చెల్లింపు, ఎన్నికల సమయంలో బాండ్లు ఇచ్చి, మేనిఫెస్టోలో పెట్టి, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పేరిట హామీలు, నెలా నెలా రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి.. ఇవేవీ లేవు. నిరుద్యోగ భృతి కింద ఏడాదికి రూ.36 వేల చొప్పున మూడేళ్లకు రూ.1.08 లక్షలు ప్రతి నిరుద్యోగికీ బాకీ పడ్డారు. ఈ బాకీ సహా ఏ డిమాండ్‌పైనా ఇప్పటి వరకు చంద్రబాబు నోరు తెరవలేదు. చంద్రబాబు కుమారుడు లోకేశ్ కూడా ప్రజలు వేస్తున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం లేదు.

## లీడర్లకు లేని టియర్ గ్యాస్ కేవలం స్టూడెంట్స్‌పైనే ఎందుకు?

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రంగా ఖండిం చారు.రాజకీయ పార్టీలు ఆందోళనలు చేసినప్పుడు టియర్ గ్యాస్, లాఠీచార్జ్ ఎందుకు చేయడం లేదని, కేవలం విద్యార్థులపై మాత్రమే ఇలాంటి చర్యలు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. మంగళ వారం మహారాష్ట్రలో మీడియాతో మాట్లాడిన దీప్కే. జార్ఖండ్‌లో విద్యార్థుల ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న దేవేంద్ర మహతోతో తాను మాట్లాడినట్లు చెప్పారు. తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ పోలీసులు ఆయనపై లాఠీచార్జ్ చేశారని మహతో తనతో చెప్పినట్లు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. దేశంలోని అన్ని ప్రభుత్వాలు విద్యార్థులపై ఇలాంటి దమనకాండకు పాల్పడటం ద్వారా ఏం సాధిస్తున్నాయో ఆలోచించాలని ఆయన సూచించారు. విద్యార్థులపై ఇలాంటి క్రూరత్వం జరగకూడదని హెచ్చరించారు. దేవేంద్ర మహతోకు తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చామని, జార్ఖండ్‌లో తమ బృందం విద్యార్థులతో కలిసి పనిచేస్తోందని అభిజీత్ దీప్కే తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే కీలక పిలుపునిచ్చారు. ఆగస్టు 15 నుండి గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దేశవ్యాప్తంగా సీజేపీ తరపున మరో ఉద్యమం చేస్తున్నట్టు పిలుపునిచ్చారు. గ్రామీణ విద్యార్థులకు పట్టణాలతో సమానంగా మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని దీప్కే వెల్లడించారు. పౌరులు, తల్లిదండ్రులు, సర్పంచులు కలిసి ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచాలని పిలుపునిచ్చారు.మహారాష్ట్రలోని హింగోలిలో తన స్వగ్రామం నుంచే ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌ను కలిసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్, సురక్షిత తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం వంటి కనీస వసతులను తనిఖీ చేయాలని తల్లిదండ్రులకు దీప్కే సూచించారు. పాఠశాలల్లో వసతుల కొరత ఉంటే ఫొటోలు, వీడియోలు తీసి సోషల్ ఆడిట్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఆడిట్ ఫారమ్‌లో వివరాలు, వీడియోలను **contact@cockroachjantaparty.org**కు పంపవచ్చని తెలిపారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ




**ప్యాపిలి ఆగస్ట్ 11 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మండలంలోని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు నవచేతన, ఆదర్శ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణలో భాగంగా చిన్నారుల సంరక్షణ, పోషణ, ప్రాథమిక విద్య, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై టీచర్లు, సూపర్‌వైజర్లు అవగాహన కల్పించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ కేంద్రాల్లో సమర్థవంతంగా అమలు చేసి చిన్నారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ హాజరై అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సేవలను మరింత మెరుగుపరచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శిక్షణ ఇచ్చే టీచర్లు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

ఉమ్మడి జిల్లా డీసీ ఎంఎస్ చైర్మన్ నాగేశ్వరావు యాదవ్

డోన్ నియోజకవర్గ అబ్జర్వ్ గోవర్ధన్ రెడ్డి





**ప్యాపిలి ఆగస్టు 11 (సీమ కిరణం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి మండలంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, డిసి ఎంఎస్ చైర్మన్ నాగేశ్వరావు, డోన్ నియోజకవర్గ అబ్జర్వ్ గోవర్ధన్ రెడ్డి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని మామిళ్లపల్లె, రాంపురం, రాచవాండ్ల పల్లె, నల్లమేకల పల్లె, జక్కసానికుంట్ల గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే ఇంటింటి ప్రచారం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత పై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం



**డోన్ టౌన్, ఆగస్టు 11, (సీమ కిరణం న్యూస్):** మంగళవారం డోన్ పట్టణంలోని ఐసిడిఎస్ కేంద్రం నందు పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఇంతియాజ్ భాష ఆధ్వర్యంలో మహిళల భద్రత, హక్కులు మరియు అత్యవసర పోలీస్ సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, మహిళలపై జరిగే వేధింపులు, ఈవ్‌టీజింగ్, గృహహింస, సైబర్ వేధింపులు లేదా ఇతర నేరాలను ఏమాత్రం సహించవద్దని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 100 మరియు 112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి తక్షణ పోలీసు సహాయం పొందవచ్చని వివరించారు. చిన్నారుల భద్రతకు సంబంధించిన సమస్యల కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసులు అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో యాప్‌లోని ఎస్‌ఓఎస్ సదుపాయం ద్వారా వెంటనే పోలీసుల

# డోన్ లో నూతన ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్‌గా నాగ కేశాలు బాధ్యతలు



**డోన్ టౌన్, ఆగస్టు 11,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని ఐటీఐ కళాశాలలో నూతన ప్రిన్సిపల్‌గా నాగ కేశాలు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేసిన ప్రసాద్ రెడ్డి పదవీ విరమణ చేయడంతో, ఆయన స్థానంలో నాగ కేశులు ఎఫ్ఏసీ గా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది నాగ కేశాలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బద్దల శ్రీధర్ పాల్గొని నూతన ప్రిన్సిపల్‌కు అభినందనలు తెలియజేశారు. కళాశాల అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని నాగ కేశాలు తెలిపారు.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి తహసీల్దార్ భారతి






**ప్యాపిలి ఆగస్టు 11 (సీమ కిరణం న్యూస్):** భూ సమస్యల పరిష్కారానికి, భూముల వివరాలను పారదర్శకంగా నమోదు చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే కార్యక్రమానికి రైతులు సహకరించాలని ప్యాపిలి తహసీల్దార్ భారతి కోరారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో రీ సర్వేపై గ్రామసభ నిర్వహించి, అనంతరం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భారతి మాట్లాడుతూ రీ సర్వేలో భాగంగా భూముల హద్దులు, విస్తీర్ణం, హక్కుదారుల వివరాలను పకడ్బందీగా నమోదు చేస్తామని తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను సిద్ధంగా ఉంచుకుని సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియపై రైతులకు ఉన్న సందేహాలను అధికారులు నివృత్తి చేస్తారని చెప్పారు. అనంతరం గ్రామసభలో రీ సర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, సర్వే ప్రక్రియ, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రీ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించి ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్ర,భాకర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ సుబ్బయ్య, మండల సర్వేర్ మల్లికార్జున, వీఆర్వోలు రంగస్వామి, శివానందం, సత్యనారాయణ, గ్రామ సర్వేర్లు వరలక్ష్మీ, మీన, సరోజినీ బాయి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు పోలీసుల సహకారం తప్పనిసరి

కర్నూలులో రెండో రోజు ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ పర్యటన

ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో భేటీ.. ఎమ్మెల్యేలతో వక్ఫ్ సమస్యలపై చర్చ.. పలు ఆస్తుల పరిశీలన






**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 11, (సీమకిరణం న్యూస్) :** ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ కర్నూలులో రెండో రోజు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. స్టేట్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన వక్ఫ్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో చైర్మన్ అబ్దుల్ అజీజ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఆక్రమణల నివారణ, ఆస్తులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో పోలీసుల సహకారం తదితర అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. వక్ఫ్ ఆస్తులను రక్షించేందుకు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చర్చించారు. స్టేట్ గెస్ట్ హౌస్‌లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ నియోజకవర్గాల్లోని వక్ఫ్ ఆస్తులు, వాటికి సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యేలు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. చైర్మన్ నగరంలోని పలు వక్ఫ్ ఆస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ఆస్తుల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుని, వాటిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడంతో పాటు వాటిని వాణిజ్యపరంగా అభివృద్ధి చేసి బోర్డుకు ఆదాయం పెంచే అవకాశాలపై కూడా దృష్టి సారించారు. అనంతరం కర్నూలు ఈడెన్ గార్డెన్స్‌లో మహ్మద్ పీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'తాలిం ఏ హునర్ థ్యాంక్ యూ మీట్' కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి షాబీహా పర్వీన్‌తో పాటు ముస్లిం మత పెద్దలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో ఏం అభివృద్ధి చేశారో.. ప్రజలకు చెప్పండి..!

-ఆత్మకూరు ప్రజలు మేకపాటి కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకున్నారు

-మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి



**నెల్లూరు,ఆగస్టు 11,(సీమకిరణం న్యూస్):** ఆత్మకురు నియోజకవర్గంలో రెండేళ్ల పాలల్లో ఆనం రామనారాయణరెడ్డి అభివృద్ధి ఏం చేశారో.. ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మంత్రి పై ఉందని మాజీ ఎమ్మెల్యే విక్రం రెడ్డి మండిపడ్డారు.నెల్లూరులోని మేకపాటి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 రోజుల క్రితం మర్రిపాడులో పర్యటించిన మంత్రి ఆనం సభలో టీడీపీ కార్యకర్త హైలెవల్ కెనాల్ పనులకు సంబంధించి ప్రశ్నిస్తే.. మర్రిపాడు వాసులకు సిగ్గులేదంటూ మాట్లాడడం జరిగిందని, అడిగిన ధానికి సమాధానం చెప్పకుండా ఇలా తమ కుటుంబం మీద మాట్లాడి ఏం ఒరగబెట్టినట్లు అవుతుందన్నారు.మేకపాటి కుటుంబం అంటే మర్రిపాడు ప్రాంతవాసులకు భయం కాదు అని,అభిమానం దాదాపు నాలుగు దశాబ్దాలుగా తమ కుటుంబం మర్రిపాడు వాసులను ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. నవోదయ పాఠశాల,డిగ్రీ కళాశాల,ఇంజనీరింగ్ కళాశాలతో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన కుటుంబమని,రూ.200 కోట్ల విలువైన ఇంజనీరింగ్ కళాశాలను దానం చేసిన చరిత్ర తమదన్నారు.మా మేకపాటి రాజమోహన్ రెడ్డి స్ఫూర్తితోనే ఆత్మకూరు నియోజకవర్గంలో ఏడీఎఫ్ ద్వారా స్వంత నిధులు, సీయస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తూ.. మేకపాటి కుటుంబం అంటే.. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నామన్నారు. అభివృద్ధి చేయమని గెలిపిస్తే అవినీతి చేసుకుంటూ పోతున్న మీరు తమ కుటుంబం గురించి మాట్లాడుతున్నారని, రెండేళ్లలో మీరు ఏం చేశారని,ఇప్పటికి ఏ ఒక్క అభివృద్ధి పనులు అడుగు ముందుకు సాగలేదు అన్నారు.మా తండ్రి రాజమోహన్ రెడ్డి ఎంపీగా రెండుసార్లు రాజీనామా చేశారని, ఆత్మకూర్ నియోజకవర్గం ప్రజలు మా కుటుంబాన్ని ప్రజల్లో గుండెల్లో పెట్టుకున్నారని.. ఆ అభిమానం చాలని సంతోషం వ్యక్తం చేశారు. వైస్సార్ కుటుంబం వెనుక మేకపాటి కుటుంబం ఉంటుందన్న విషయం రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలందరికీ తెలుసు అన్నారు.తము సంపాదించిన ప్రతి రూపాయిలో 15 పైసలు ఈ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజల సమస్యపై పోరాడుతూ.. త మ మీద ఎన్ని కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటు ముందుకు సాగుతున్నామన్నారు.

# డోన్ లో జ్ఞాన జ్యోతి శిక్షణ ప్రారంభం



**డోన్ టౌన్, ఆగస్టు 11,(సీమ కిరణం న్యూస్):** అంగన్వాడీ టీచర్లకు మూడు రోజులపాటు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాలనుమూడు రోజులపాటు కెవిఎస్ జిల్లా బాలికల ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ప్రభాకర్ హాజరై ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీలు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు పరమేశ్వరమ్మ, ఉషారాణి, తిప్పమ్మ మరియు డిఆర్పీ జగన్నాథ్ రెడ్డి, హాజీ, సుమన్ లు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డి రజత్ రెడ్డిని కలిసిన కోవూరు వైసీపీ నాయకులు



**నెల్లూరు, ఆగస్టు 11, (సీమకిరణం న్యూస్):** మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనయుడు నల్లపరెడ్డి రజత్ కుమార్ కి వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా నెల్లూరులోని ఆయన నివాసంలో కోవూరు మండలానికి చెందిన వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు కోవూరు పట్టణ అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి,వైసీపీ జిల్లా కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి,గంగవరం మాజీ సర్పంచ్ ఏడెం లక్ష్మీ కుమారి,మాజీ ఉపసర్పంచ్ గోడ మోషు, వైసీపీ నాయకులు జానా వెంకటేశ్వర్లు గౌడ్,వాదనల కార్తీక్,షేక్ గాయాజ్,అల్లం రాజా,నుకలపటి శ్రీనివాసులు,కాకి భాస్కర్, గండవరపు మస్తాన్, పాముల మణి,వైసీపీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి చల్లా మాధవి, పున్నపు రత్నప్రభ,మందే మస్తానమ్మ,వై లక్ష్మీ ప్రసన్న, గంట అరుణమ్మ, గండవరపు మస్తాన్, పాముల మణి పాల్గొని రజత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# 70 రైతు కుటుంబాలకు భారీ ఊరట!

22-ఏ నిషేధిత జాబితా నుంచి భూములకు విముక్తి

యాపార్లపాడు రైతుల ఏళ్లనాటి భూసమస్యకు పరిష్కారం..

ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి చేతుల మీదుగా నేడు ఉత్తర్వుల అందజేత






**కల్లూరు, ఆగస్టు 11 (సీమకిరణం న్యూస్):** యాపార్లపాడు గ్రామానికి చెందిన 70 రైతు కుటుంబాలకు భారీ ఊరట లభించింది. 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న వారి భూములను ఆ జాబితా నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఏళ్లుగా భూముల హక్కులు, క్రయవిక్రయాలకు సంబంధించి ఎదుర్కొంటున్న ఇబ్బందులకు తెరపడే అవకాశం ఏర్పడింది. ఈ ఉత్తర్వులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి చేతుల మీదుగా రైతులకు అందజేయనున్నట్లు కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. బుధవారం (ఆగస్టు 12) ఉదయం 10.30 గంటలకు కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 22-ఏ జాబితా నుంచి భూముల తొలగింపుతో రైతులకు తమ భూములపై హక్కులు మరింత స్పష్టమవడంతో పాటు, భూముల లావాదేవీల విషయంలో ఉన్న అవరోధాలు తొలగనున్నాయని కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రైతు కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# పప్పుధాన్యాల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం





## ఆత్మనిర్భరత మిషన్‌పై రైతులకు అవగాహన

80% రాయితీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు.. పంట నమోదు తప్పనిసరి

**వెల్దుర్తి, ఆగస్టు 11, (సీమకిరణం న్యూస్) :** మండలంలోని సిద్దనగట్టు, రామళ్లకోట గ్రామాల్లో ఆత్మనిర్భరత మిషన్ కింద పప్పుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచడం, ఉత్పత్తిని పెంచి విదేశాల నుంచి దిగుమతులను తగ్గించడం, రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం వంటి అంశాలపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. పప్పుధాన్యాల నాణ్యమైన విత్తనాలను రైతులకు రాయితీపై అందించడం, ప్రాసెసింగ్ యూనిట్లను సబ్సిడీతో ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించడం, రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు మార్కెట్ భద్రత కల్పించడం ఆత్మనిర్భరత మిషన్ ప్రధాన లక్ష్యాలని అధికారులు వివరించారు.

### 80 శాతం రాయితీపై ప్రత్యామ్నాయ విత్తనాలు

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో కంటింజెన్సీ ప్రణాళిక ద్వారా కొర్రలు, జొన్నలు, సజ్జలు, ఆముదం, ఉలవలు, కుసుమలు వంటి ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతులకు 80 శాతం రాయితీపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అవసరమైన రైతులు వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. అనంతరం వీసీపీ పథకం ద్వారా పంపిణీ చేసిన వేరుశనగ విత్తనాలతో సాగు చేస్తున్న పంట పొలాన్ని అధికారులు సందర్శించి పరిశీలించారు.



### పంట నమోదు తప్పనిసరి

పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. బ్యాంకులు, మీ సేవ, సీఎస్‌సీ కేంద్రాల్లో పంటల బీమా ప్రీమియం చెల్లించిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో పత్తికొండ ఏడీఏ ఏ. మోహన్ విజయ్ కుమార్, వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ భాష, ఏఈఓ అజయ్ భార్గవ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రావణ్, అరుణ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

